నేటి దినపత్రిక

# సూర్య

ఆదివారం24
డిసెంబర్ 2023
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు




# రాయలసీమ బలిజ ఆత్మగౌరవసభను విజయవంతం చేయాలి



## -వెలిశెట్టి శ్రీహరిరాయల్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరులో ఈనెల25వతేదీ ఉదయం 9గంటలకు జరుగనున్న రాయలసీమ బలిజ ఆత్మగౌరవసభకు జిల్లావ్యాప్తంగా బలిజకులస్థులందరూ అధికంగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాయలసీమబలిజమహాసభ అధ్యక్షుడు, కాపురత్న, బలిజబంధు వెలిశెట్టి శ్రీహరిరాయల్ పిలుపునిచ్చారు. నెల్లూరులోని రేబాలలక్ష్మినరసారెడ్డి పురమందిరం(టౌన్‌హాల్)లో జరిగే ఈ బలిజ ఆత్మగౌరవసభలో పలుకార్యక్రమాలు నిర్వహిస్తామని, ఈసభకు మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, మాజీ ఎమ్మెల్యే, రాజంపేట టిడిపి ఇన్‌చార్జ్ బి.చెంగలరాయుడు, ప్రకాశంజిల్లా జనసేన అధ్యక్షుడు ఆమంచి స్వాములు, జనసేన నాయకులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన రాష్ట్ర అధికారప్రతినిధి తాతంశెట్టి నాగేంద్ర, ఇంకా పలువురు బలిజసంఘ, వివిద పార్టీల కులసంఘ ప్రముఖులు అతిధులుగా హాజరవుతారని శ్రీహరిరాయల్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నూతనసంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, పేదమెరిట్ విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ, బలిజకుల ప్రముఖులకు ప్రతిభాపురస్కారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీహరిరాయల్ పేర్కొన్నారు. బలిజసంఘీయుల ఐక్యత, ప్రోత్సాహం లక్ష్యంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలలనుండి బలిజబంధువులందరూ అత్యధికంగా తరలిరావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీహరిరాయల్, బలిజసంఘ నాయకులు ఉమ్మడిశెట్టి కొండలరావు, ఆకుల హనుమంతరావు, అళహరి విజయ, పసుపులేటి సంధీప్, లక్కాకుల శ్రీనివాసులు, అక్కిరెడ్డి శ్రీధర్, పలుపులేటి మల్లికార్జున తదితరులు కోరారు.

# "చెరుకూరు"ను కలిసిన "కంది"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ సీనియర్ బిజెపి నాయకులు, కేంద్రపొగాకుబోర్డు మాజీ వైస్‌చైర్మెన్ చెరుకూరు రమణయ్యనాయుడును నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలనే నియోజకవర్గ బిజెపి కన్వీనర్‌గా నియమితులైన మల్లికార్జునరెడ్డి సీనియర్‌నేత చెరుకూరును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెంలో చెరుకూరు స్వగృహంలో కలిసి నూతనంగా నియోజకవర్గ కన్వీనర్‌గా నియమితులైన తనకు ఆశీస్సులందించాలని మల్లికార్జునరెడ్డి కోరారు. పార్టీ పరిస్థితి, రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, తదితర అంశాలను గురించి మల్లికార్జునరెడ్డి రమణయ్యనాయుడుతో చర్చించారు. ఈకార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్.

**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని శ్రీ భువనేశ్వరీ సమేత మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి కోనేరులో ఏర్పాటు చేసిన తెప్పోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ శ్రీ భువనేశ్వరీ సమేత మూలస్థానేశ్వర స్వామి కోనేరులో తెప్పోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. , పరమేశ్వరుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, నగర ప్రజలకు వుండాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మంచికంటి శ్రీనివాసులు, కార్పొరేటర్లు షేక్ అస్మ, గుంజి జయలక్ష్మి, ఆఫ్కాఫ్ ఛైర్మన్ కొండూరు అనీల్‌బాబు, జంగమ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ వావిలేటి ప్రసన్న, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు ఇలపాక శివకుమార్ ఆచారి, మానికల సునీల్, నూనె ప్రసాద్, పాదర్తి బాలాజీ, నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు చాట్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



# వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు - మండల వ్యాప్తంగా కిటకిటలాడిన ఆలయాలు

పొదలకూరు మేజర్ న్యూస్.. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు.తెల్లవారుజామున స్వామి వారి దర్శనానికి క్యూలైన్లలో బారులు దీరారు. పట్టణంలోని శ్రీనివాస లేఔట్ లో గల శ్రీ లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర ఆలయంలోనూ, గేట్ సెంటర్లోని అయ్యప్ప నగర్ లో గల కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజామున ఆలయంలో విశేష పూజలు జరిగాయి. తెల్లవారుజామున శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను శోభాయమానంగా ముస్తాబు చేసి స్వామివారి ఉత్తర ద్వారం ముఖంగా కొలువు తీర్చారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్ఛలను నడుమ ఉత్తర ద్వారాలు తెరుచుకున్నాయి. ధర్మకర్తల మండలి అధ్యక్షులు, సభ్యులు, ఉభయకర్తలు,భక్తులు అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున వైకుంఠద్వార దర్శనం, ఉదయం ధనుర్మాసపూజ (తిరుప్పావై పఠనం)తులశి,దళములతో పూజ,గరుడసేవ ఊరేగింపు,అనంతరం బాజా భజంత్రీలతో, కోలాటాములతో పురవీధుల్లో స్వామి అమ్మవార్లకు నేత్ర శోభితంగా గ్రామోత్సవం జరిగింది.సాయంత్రం కళ్యాణ మహోత్సవం, అన్నదానం జరుగుతోంది.

# కోర్కెలుఆమోదించేవరకు బిగించిన పిడికిలి విడవబోము

## - అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేయడం విచారకరం

## - యూనియన్ జిల్లా కార్యదర్శి రెహనాబేగమ్





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం రాష్ట్రంలో అంగన్‌వాడీకేంద్రాల్లో పనిచేసే లక్ష మంది నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరమని, వారికోర్కెలను ఆమోదించేంతవరకు తాము చేపట్టిన ఉద్యమ పిడికిలిని విడిచేదిలేదని అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ రెహనాబేగమ్ స్పష్టం చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం ఈనెల12వతేదీనుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె శనివారానికి 12వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఇందులో భాగంగా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించడంతోపాటు రిలేనిరాహారదీక్షలు చేపట్టి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ జిల్లా కార్యదర్శి రెహనాబేగమ్ మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు సమాజంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు విశేషసేవలందిస్తుండగా వారికి కనీసవేతనాలు చెల్లించకపోవడం విచారకరమని, వారు కోరుతున్నవి గొంతెమ్మకోర్కెలు కాదని, న్యాయమైన వారి కోర్కెలు ఆమోదించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు జిల్లా లో అంగన్‌వాడీకేంద్రాలన్నింటి కార్యకర్తలు, సహాయకులందరూ నిరవధికంగా సమ్మెచేస్తూ అన్ని ప్రాజెక్టు కేంద్రాల్లో నిరసనలు తెలుపుతున్నామని, కోర్కెలను ప్రభుత్వం ఆమోదించకపోగా అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టించి విఆర్వోలు, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బందితో కేంద్రాలను నిర్వహించడం అత్యంత దారుణంగా ఉందని ఆమె విమర్శించారు. న్యాయమైన కోర్కెల సాధనకు శాంతియుతంగా తమ హక్కుగా ఉద్యమం నిర్వహిస్తుంటే అణగదొక్కేయత్నం, ప్రత్యామ్యాయత్నం చేయడం దుర్మార్గమని, ఇప్పటికైనా న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని రెహనాబేగమ్ డిమాండ్ చేశారు. న్యాయమైన కోర్కెలను ఆమోదించి కనీసవేతనాలు చెల్లించేలా ప్రభుత్వం ప్రకటించేంతవరకు తమ సమ్మె విరమించబోమని, మరింత ఉధృతం చేస్తామని ఆమె స్పష్టం చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెచేస్తుండగా ప్రభుత్వం ఏమాత్రం కనికరించకపోవడం, ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత తీవ్రంగా విమర్శించారు. శిబిరంవద్ద ప్రజానాట్యమండలి కళాకారుడు గద్దర్‌బాబు ఆలపించిన ఉద్యమ గేయాలు అందరినీ విశేషంగా అలరించడంతోపాటు ఉద్యమానికి ఊపునిచ్చాయి. ఈకార్యక్రమంలో పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు మండల అధ్యక్ష,కార్యదర్శులు ఏ.నాగయ్య, కొండమూరు హజరత్తయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, సెక్టారు లీడర్లు ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌సేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వం లో విద్యా వ్యవస్థలో సమూల మార్పులుఎస్ ఎం సి.-చైర్మన్ మస్తాన్



సీతారామపురం మేజర్ న్యూస్ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల కంటే మిన్నగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మస్తాన్ తెలిపారు.మండలంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం నాడు 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బైజుస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ నాడు–నేడు కింద పాఠశాలలో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు కల్పించడం, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన, ఇంగ్లీష్ మీడియం, సబ్జెక్టు టీచర్ కాన్సెప్ట్ పథకాలు అమలు చేయడంతో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా, మిన్నగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని అయన పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది పాఠశాలలో సీట్లన్నీ భర్తీ అయి, అడ్మిషన్స్ క్లోజ్ అనే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలు చేరుకున్నాయన్నారు.

ఇప్పటివరకు జిల్లాలో రెండో విడతలో 64 కోట్లతో19168 ట్యాబులు పంపిణీ మొదలైందని, రాబోయే వారం రోజుల్లో పిల్లలందరికీ ట్యాబ్ లు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థితిమంతుల పిల్లలకు దీటుగా పేదింటి పిల్లలకు డిజిటల్ విద్యా అవకాశాలు కల్పిస్తున్నరన్నారు. ట్యాబ%%జు

## విజేతలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



పొదలకూరు మేజర్ న్యూస్.. పట్టణంలోని విజేత ఇంగ్లీషు మీడియం స్కూల్లో శనివారం నాడు ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు క్రిస్మస్ చెట్టును ఏర్పాటు చేసి అందంగా అలంకరించారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు ఈ కార్యక్రమంలో శాంతా క్లాజ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ కామాక్షి గారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రాధాన్యతను వివరించారు. హెడ్ మిస్ట్రెస్ స్వప్న గారు మాట్లాడుతూ విద్యార్థులు తోటివారిపట్ల సత్ప్రవర్తనతో పాటు సద్గుణాలను కలిగి ఉండాలని సూచించారు. అకడమిక్ డీన్ కవిత గారు యేసు క్రీస్తు జీవితాన్ని గూర్చి విద్యార్థులకు తెలిపి అందరి పట్ల కరుణ, దయ కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# హజ్రత్ ఖాదర్ వలీ స్వాములవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి.



**వైభవంగా జెండాల ఉత్సవం.**

**. గంధ మహెూత్సవం సందర్భంగా ఆ రెండు కుటుంబాల ఆధ్వర్యంలో జెండాల ఉత్సవం మరియు భారీ అన్నదానం.**

చేజర్ల,మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన చేజర్ల గ్రామంలో వెలసియున్న శ్రీ శ్రీ హజరత్ ఖాదర్ వలీ దర్గా గంధ మహెూత్సవం శనివారం అత్యంత భక్తిశ్రద్ధల నడుమ సాగుతుంది. శ్రీ శ్రీ శ్రీ హజరత్ ఖాదర్ వలీ స్వాముల వారి ఆశీస్సులు సకల మానవాళిపై ఉండి అందరూ సుఖశాంతులతో ఉండాలని ముస్లిం సోదరులు దువా చదివి స్వామి వారిని వేడుకున్నారు.

సాయంత్రం ఎప్పటినుంచో ఆనవాయితీగా లేట్ షేక్ ఇమాంబ మరియు లేట్ షేక్ కరిముల్లా (చికెన్ స్టాల్) వారి కుటుంబాల ఆధ్వర్యంలో జెండాల ఉత్సవం వైభవపేతంగా జరిగింది. తీన్మార్, నవరంగ్, తప్పెట్లు, బాణసంచా, పకీర్ల దప్పు విన్యాసాల మధ్య ఇమాంబ, కరిముల్లా గృహాల నుండి గుర్రాల మీద జెండాల ఉత్సవం దర్గా వరకు అత్యంత వైభవపేతంగా సాగింది. అనంతరం ఆ రెండు కుటుంబాల ఆధ్వర్యంలో భారీ అన్నదానం జరిగింది. ఈ జెండా ఉత్సవంలో భారీ స్థాయిలో మతసామరస్యానికి అతీతంగా భక్తులు పాల్గొన్నారు. ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం రెట్టింపు ఉత్సాహంతో ఉభయకర్తలు భారీ స్థాయిలో జెండాల ఉత్సవం మరియు అన్నదానం నిర్వహించి శ్రీశ్రీశ్రీ హజరత్ ఖాదర్ వల్లి స్వాముల వారి పట్ల వారికున్న భక్తిని చాటుకున్నారు. ఉభయకర్తల ఆహ్వానం మేరకు కార్యక్రమంలో చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, చేజర్ల సచివాలయ కన్వీనర్ పటాన్ రసూల్ ఖాన్, వైఎస్ఆర్సిపి యువనేత తూమాటి వంశీకృష్ణారెడ్డి, వంగవరుగు శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఉత్సవంలో పాల్గొన్నారు.

# కొండాపురం లో బాబు షూరిటీ - భవిషత్ కి గ్యారెంటీ



వాకాడు మేజర్ న్యూస్వాకాడు మండలం కొండాపురం గ్రామం లో శనివారం రాత్రి జరిగిన భవిష్యత్ గ్యారంటీ –చంద్రబాబు షూరిటీ కార్యక్రమం లో గూడూరు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జ్ పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు.

స్థానిక నాయకులు తుమ్మల మోహన్ నాయుడు, మన్నేపల్లి వేణు నాయుడు, గోపి నాయుడు ఏర్పాటు చేసిన కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను,బాండ్ లను అందించి ప్రచారం చేశారు.స్థానికులతో కలసి ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న రాక్షస, కక్ష పూరిత పాలనను వివరించి,రేపు బాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి – సంక్షేమాల గురించిపాశం సునీల్ కుమార్ వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మండల టీడీపీ అధ్యక్షులు డి మధు రెడ్డి,మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బత్తిన ప్రమీల, యల్లసిరి నాగార్జున, మండల నాయకులు,స్థానికలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలు అక్క చెల్లెమ్మలు కాదా?





## సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు సూటి ప్రశ్న.

నాయుడుపేట (మేజర్ న్యూస్):
ప్రతిరోజు మా అక్క చెల్లెమ్మలు నా బిడ్డలు అని చాటుకునే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలోని అంగన్వాడీ కార్యకర్తలు అక్క చెల్లెమ్మలుగా కనిపించడం లేదా అని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ప్రశ్నించారు.

అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం 12 వ రోజు నాయుడుపేట ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. వారికి మద్దతు తెలపడానికి డాక్టర్ రామసుబ్బయ్య,సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు శిబిరం వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు 12 రోజుల నుండి చేస్తుంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఇప్పటికీ వారి సమస్యలు పరిష్కరించాలని అనిపించలేదా అని ప్రశ్నించారు. అంగన్వాడి లకు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26,000 ఇవ్వాలని, అది కూడా నెరవేర్చలేదని, కానీ గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడి అక్క చెల్లెమ్మలకు తెలంగాణ కన్నా ఎక్కువగా వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అంగనవాడీలు జీతం పెంచమని అడుగుతుంటే డబ్బుల్లేవు చీరలు కొనిచ్చా, జాకెట్లు కొనిచ్చా అని చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అంగనవాడి కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాబోయే ఎలక్షన్లలో వారు మీకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్ట్ కార్యదర్శి శ్యామలమ్మ,మేరీ, ప్రమీల, రూప, కళావతి, పెంచలమ్మ, సిఐటియు నాయకులు ఎస్.ముకుంద,మహేష్, ఎన్. ముకుంద మరి కొంతమంది పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### - పూజల్లో ఆర్డీవో మధులత







**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని కొలగాని సత్రం ఏరియా లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, మాజీ ఎమ్మెల్సీ, మాజీ జెడ్పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత పవిత్రమైన ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించారు. అర్చకులు గోపాల్ స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో స్వామి వారికి, అమ్మవార్లకు ప్రాతః కాలం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. భక్తులు అధికంగా పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రత్యేక పూజల్లో స్థానిక ఆర్డీవో కె. మధులత పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రసాదం స్వీకరించారు. స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులయ్యారు. మహిళా భక్తులు శ్రీనివాసుని సహస్ర నామావళి పాటించారు. బాలాజీ భక్త మండలి సభ్యులు ఈ వేడుకల్లో సేవాలందించారు.

## జిల్లారెడ్డిసంఘ అధ్యక్షుడుగా "కొండ్రెడ్డి"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రెడ్డిసంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షుడుగా ఆత్మకూరు మండలం నువ్వురుపాడుకు చెందిన కొండ్రెడ్డి రమణారెడ్డిని నియమించారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి ఆయనకు నియామక ఉత్తర్వులు పంపారు. రాష్ట్రంలోని రెడ్డికులస్థులనందరినీ కలుపుకొని క్రమశిక్షణగా ఇతర రెడ్డిసంఘాలతో సమన్వయంగా ముందుకుసాగాలన్న సంఘ లక్ష్యసాధనలకు నెల్లూరు జిల్లాలో అధ్యక్షుడుగా కృషిచేయాలని రాష్ట్ర అధ్యక్షుడు రమణారెడ్డికి సూచించారు. రమణారెడ్డి నియామకం పట్ల పలువురు రెడ్డికుసంఘీయులు అభినందనలు తెలిపారు. తాను జిల్లా వ్యాప్తంగా త్వరలో పర్యటిస్తానని, తమ సామాజికవర్గీయులందరిని కలిసి సమన్వయపరిచేందుకు, తమ సంఘ బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తానని, మండల కమిటీలను నియమిస్తానని రమణారెడ్డి పేర్కొన్నారు.

# అజిత్ తో కలిసి బాధితులను పరామర్శించిన మాలేపాటి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం ముసునూరు గ్రామంలో శుక్రవారం కత్తి దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న వారిని శనివారం సూరిశెట్టి సురేష్ కుటుంబ సభ్యులైన సుధాకర్, శ్రీనివాసులు, పవన్, సుస్మితలను నెల్లూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తో కలిసి కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మలేపాటి సుబ్బానాయుడు పరామర్శించారు. డాక్టర్లను కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారు చికిత్స పొందుతున్న గదులకు వెళ్లి పరామర్శించి, అండగా ఉంటామని భరోసా కల్పించారు. మెరుగైన వైద్యం, వసతులు కల్పించాలని డాక్టర్లను, హాస్పిటల్ సిబ్బందిని కోరారు. అనంతరం వైద్యశాల వద్దకు వచ్చిన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ. నిన్నటి రోజున కావలి పట్టణం, ముసునూరులో జరిగినటువంటి సంఘటన మనసును కలచివేసిందని, వైసిపి సహకారంతో ఇటువంటి సంఘటనలు జరగడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. ఇటువంటి అత్యంత దారుణమైనటువంటి సంఘటనలు వైసీపీ ప్రభుత్వంలో సర్వసాధారణమైపోయాయని, మన్నంగిదిన్నే గ్రామంలో తెలుగుదేశం పార్టీ బి ఎల్ ఏ గా కీలక పాత్ర పోషిస్తున్నటువంటి సూరిశెట్టి సురేష్ ను అతికిరాతకంగా కత్తిపోట్లతో చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గ్రామ ప్రజలంతా భయభ్రాంతులైపోయారని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధితులకు తగిన న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# ఆడుదాం ఆంధ్ర క్రీడలను జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్ :** కావలి పట్టణంలో శనివారం మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఆర్డిఓ సీనా నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడలను ఘనంగా నిర్వహించేందుకు శనివారం కావలి పట్టణంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థిని, విద్యార్థులు ర్యాలీగా పాల్గొని కావలి ఆర్డిఓ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ర్యాలీగా ఆర్డిఓ కార్యాలయం నుండి జెండా ఊపి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్ర ఆడదాం ఆంధ్ర క్రీడలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ మరియు పట్టణాలలో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని కల్పించేందుకు వారిలో ఉండే ప్రతిభను వెలికి తీసేందుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు చక్కగా ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ప్రతి విద్యార్థి ఆటల్లో తమ ప్రతిభను కరపరిచి ఉన్నత శిఖరాలు అధికరించాలని అలాగే ఈ కార్యక్రమం 50 రోజులు పాటు ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అక్కడి నుంచి నేరుగా కావలి జిల్లా పరిషత్ స్కూల్ మైదానంలోకి చేరుకున్నారు.

# ప్రత్యేకఅతిధిగా ఎమ్మెల్యేపాస్టర్లచే ప్రత్యేకప్రార్ధనలు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో శనివారం వైసిపి ఆధ్వర్యంలో ఐక్యసెమీక్రిస్మస్ వేడుకలను అత్యంత కోలాహలంగా నిర్వహించారు. ఈనెల25న క్రిస్మస్ పర్వదినం కాగా ఈసందర్భాన్ని పురస్కరించుకొని ముందస్తుగా స్థానిక రవితేజ కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. నెల్లూరు క్యాథలిక్‌మిషన్ పీఠాధిపతులు మోస్ట్.రైట్. ఎం.డి.ప్రకాశం పాల్గొని క్రీస్తుసందేశమిచ్చి ఏసుక్రీస్తు జననం, ఆయన జీవిత విశేషాలను, ఆయన ప్రభువుగా అందరినీ కాపాడే విధానాలను గురించి వివరించారు. తొలుత ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి హాలంతా కలియతిరిగి అందరినీ పేరుపేరునా పలకరించి అభివాదం చేశారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు పట్టణంతోపాటు వివిద ప్రాంతాలనుండి విచ్చేసిన పాస్టర్లు ప్రత్యేకంగా ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్ధనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి అందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపి అందరూ ఈనెల25న పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ఈకార్యక్రమాన్ని ప్రధానమంత్రి య15సూత్రాల అమలు జిల్లా కమిటీ సభ్యులు కలివెల ఎలీషాకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దైవజనులకు గౌరవవేతనం అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం క్రైస్తవులపట్ల ఎంతో సానుకూలంగా ఉందని, పాస్టర్లందరికీ గౌరవవేతనం అందించేలా తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి సాధిస్తామని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్‌తాత వేషాలు, క్రిస్మస్ గీతాలాపనలు, వివిద రకాల అలంకరణలతో కోలాహలంగా సెమిక్రిస్మస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రైస్తవమతగురువులు సందేశాలిచ్చారు. ఈసందర్భంగా ప్రేమవిందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి చేతులమీదుగా దైవజనులకు బహుమతీప్రధానం గావించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ,



మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే అంతరంగిక సలహాదారు సుధాకర్‌రెడ్డి, వ్యక్తిగత సహాయకులు రమ్‌మనోహర్‌రెడ్డి, కార్యాలయ ప్రతినిధి మున్నా, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, ఆత్మకూరు సిండికేట్‌రైతుసేవాసహకారసంఘ చైర్మెన్ సానా వేణుగోపాల్‌రెడ్డి, చేజర్ల ఎంపిపి తూమాటి విజయభాస్కరరెడ్డి, సంగం మాజీ జెడ్పిటిసి మెంబర్ దేవసహాయం, కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్యాయాదవ్, మొలబంటి రాజశేఖర్,జిల్లా వైసిపి యువజనవిభాగం ప్రధానకార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు కొండా వెంకటేశ్వర్లు, రహీమ్, కోనంకి శ్రీనివాసులునాయుడు, తుమ్మల గంగాధర్‌రెడ్డి, కొప్పోలు చిన్నపురెడ్డి, వశీమ్, కలామ్, ఈశ్వరరెడ్డి, పలువురు పాస్టర్లు, ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు కాకి శ్రీనివాసులు, పాస్టర్ జాన్‌ప్రదీప్, పొదిలి పుల్లయ్య, పాల్‌బాలసుందరం, రవికుమార్, ఇమ్మానుయేల్, నరశింహులు, తిమోతి జయరావు, పలువురు క్రైస్తవులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమంలో కమిషనర్ బి. శివారెడ్డి



**కావలి మేజర్ న్యూస్:** కావలి మున్సిపల్ కమిషనర్ గా పనిచేసే బదిలీపై మంగళగిరి ఆర్డి కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తున్న శివారెడ్డి మంగళగిరిలో ఫ్రీ క్రిస్మస్ సందర్భంగా చర్మకారులకు మరియుకాటి కాపరులకు నాని స్వీట్స్ అధినేత నాని ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సేవా కార్యక్రమానికి మంగళగిరి ఆర్జెడి ఆఫీసులో పనిచేస్తున్న డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారికి బట్టలు స్వీట్స్ అందించారు. అనంతరం శివారెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఫ్రీ క్రిస్మస్ సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు నాని చేపట్టడం చాలా సంతోషకరమని ఆయనకి దేవుని ఆశీర్వాదాలు దీవెనలు మెండుగా ఉండాలని వ్యాపారంలో దిన దినము అభివృద్ధి చెందాలని ఇంకా ఇలాంటి పేదలకు ఎంతో మందికి తను సహాయ సహకారాలు అందించాలని కోరుకున్నారు.

## నవోదయ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** నవోదయ పాఠశాల ప్రాంగణం లో శనివారం నాడు ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలలో భాగంగా పాఠశాల కరెస్పాండంట్ పద్మనాభ రెడ్డి, పాఠశాల డైరెక్టర్స్ అయిన దిలీప్ కుమార్ రెడ్డి, మరియు మోనికా మేడం పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు ప్రజలకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలలో భాగంగా ఉపాధ్యాయులు, పిల్లలు నిర్వహించిన కీర్తనలు, ప్రార్ధనలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా నవోదయ పాఠశాల కరస్పాండెంట్ పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ సమస్త మానవాళి పాపాల పరిహారానికి ఏసుప్రభువు అర్పించిన ప్రాణ త్యాగాన్ని గురించి, ఏసు వారు బోధించిన బోధనలు మరియు ప్రతి ఒక్కరూ ఆచరించవలసిన నియమాల గురించి విద్యార్థులకు తెలుపుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పద్మనాభరెడ్డి తో పాటు ఉపాధ్యాయులు బ్లేసి, మాధవి, కవిత, అమీరమ్మ, వరలక్ష్మి, రమణయ్య , రవి, మధన్ పార్ధసారధి మరియు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన ర్యాలీ.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** నాయుడుపేట మండలం మేనకూరు గ్రామంలో శనివారం నాడు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మేనకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి రామ మందిరం వరకు నిర్వహించిన ర్యాలీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు కట్ట జ్యోతి రెడ్డి, మేనకూరు సర్పంచ్ చలంచర్ల సురేష్ మొదలగు నాయకులు నాయుడుపేట మండల విద్యాశాఖ అధికారి బి మునిరత్నం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగతంగా తమలో ప్రతిభ ఉన్న సరి అయిన అవకాశాలు లేక మరుగున పడిపోతున్న క్రీడాకారులను గుర్తించి వారికి అవకాశాలు కల్పించి దేశం గర్వించదగే విధంగా క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారని కనుక ప్రతి ఒక్క క్రీడాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ పాటలను పరదర్శించాలని కట్టా సుధాకర్ రెడ్డి కోరారు. జడ్పిటిసి కట్ట జ్యోతి రెడ్డి మాట్లాడుతూ క్రీడల పట్ల జగనన్న కొన్న మక్కువతో క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారని కనుక 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు తమ తమకు ఇష్టమైన క్రీడలలో తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించాలని కోరారు. నాయుడుపేట మండల విద్యాశాఖ అధికారి బి మునిరత్నం మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి మేనకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ఆవరణలో పోటీలు ప్రారంభమవుతాయని కనుక ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై అవగాహన ర్యాలీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టా సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి కట్టా జ్యోతి రెడ్డి, మేనకూరు గ్రామ సర్పంచ్ చలంచర్ల సురేష్, నాయుడుపేట మండల విద్యాశాఖ అధికారి బి మునిరత్నం, ఫిజికల్ డైరెక్టర్లు కోదండపాణి, రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శులు ఎం గోపాల్, ఎం మల్లికార్జున, కేవీఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజర్ ఎస్ కే రఫీ, మేనకూరు, భీమవరం సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన ర్యాలీ.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** నాయుడుపేట మండలం మేనకూరు గ్రామంలో శనివారం నాడు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మేనకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి రామ మందిరం వరకు నిర్వహించిన ర్యాలీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు కట్ట జ్యోతి రెడ్డి, మేనకూరు సర్పంచ్ చలంచర్ల సురేష్ మొదలగు నాయకులు నాయుడుపేట మండల విద్యాశాఖ అధికారి బి మునిరత్నం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగతంగా తమలో ప్రతిభ ఉన్న సరి అయిన అవకాశాలు లేక మరుగున పడిపోతున్న క్రీడాకారులను గుర్తించి వారికి అవకాశాలు కల్పించి దేశం గర్వించదగే విధంగా క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారని కనుక ప్రతి ఒక్క క్రీడాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ పాటలను పరదర్శించాలని కట్టా సుధాకర్ రెడ్డి కోరారు. జడ్పిటిసి కట్ట జ్యోతి రెడ్డి మాట్లాడుతూ క్రీడల పట్ల జగనన్న కొన్న మక్కువతో క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారని కనుక 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు తమ తమకు ఇష్టమైన క్రీడలలో తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించాలని కోరారు. నాయుడుపేట మండల విద్యాశాఖ అధికారి బి మునిరత్నం మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి మేనకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ఆవరణలో పోటీలు ప్రారంభమవుతాయని కనుక ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై అవగాహన ర్యాలీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టా సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి కట్టా జ్యోతి రెడ్డి, మేనకూరు గ్రామ సర్పంచ్ చలంచర్ల సురేష్, నాయుడుపేట మండల విద్యాశాఖ అధికారి బి మునిరత్నం, ఫిజికల్ డైరెక్టర్లు కోదండపాణి, రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శులు ఎం గోపాల్, ఎం మల్లికార్జున, కేవీఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజర్ ఎస్ కే రఫీ, మేనకూరు, భీమవరం సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## చెంగాళమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి, ఎ.వి.రవీంద్ర బాబు దంపతులు





**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సూర్య మేజర్ న్యూస్.** ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట లోని శ్రీ చెంగాలమ్మ ఆలయాన్ని ముక్కోటి ఏకాదశి సందర్భంగా అమ్మవారికి పూజలు చేయడానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి, ఎ.వి.రవీంద్ర బాబు కుటుంబ సమేతముగా శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకొన్నారు. వారిని కార్యనిర్వహణాధికారి, అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, వేదపండితులచే పూజలు నిర్వహించి అనంతరం ఆలయ మర్యాదలతో సత్కరించుట జరిగినది.

ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు, ముప్పాళ్ల చంద్రశేఖర్ రెడ్డి, వంకా దినేష్ కుమార్, కర్లపూడి సురేష్ బాబు, శ్రీమతి మన్నెముద్దు పద్మజ, సూళ్ళూరుపేట, న్యాయమూర్తి, యస్.అనిల్ కుమార్, శ్రీమతి యస్.అనూష, సూళ్ళూరుపేట తహసీల్దార్, కె.రవికుమార్, సూళ్ళూరుపేట %ూ.×% బ్రహ్మానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలు



నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఆర్థిక సంస్థ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

శనివారం సాయంత్రం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాధ్, జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి నిర్మలాదేవి, మైనారిటీ కార్పొరేషన్ ఈడి షేక్ హైప, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, క్రైస్తవ మత పెద్దలు జి. ఇనయ్య, డేవిడ్ దయాసాగర్ తదితరులు హాజరై కేక్ ను కట్ చేసి సెమీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరుపువడంతో పాటు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలపించిన భక్తి గీతాలు, సెయింట్ జాన్స్ ఇంగ్లిష్ మీడియం విద్యార్దులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బైబిల్ వ్యాఖ్య పఠనంతో, ప్రార్ధనలతో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఈ హైటీ కార్యక్రమానికి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం హనోక్, క్రైస్తవ పెద్దలు జి.చంద్రశేఖర్, జోసెఫ్, రాయప్ప, స్వామిదాస్, నిర్మల్ కుమార్, పలువురు పాస్టర్లు క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పిన్ కేర్ బ్యాంకు సిబ్బంది దాతృత్వం. తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ.

చిట్టమూరు మేజర్ న్యూస్ ఫిన్ కేర్ బ్యాంకు నాయుడుపేట శాఖ సిబ్బంది దాతృత్వం చాటుకున్నారు. శనివారం చిట్టమూరు మండలం బురదగాలి కొత్తపాలెం గ్రామంలో తుఫాను బాధితులకు నిత్యాసర సరుకులు పంపిణీ చేశారు. 500 రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను బాధితులకు పంపిణీ చేశారు. మిచాంగ్ తుఫాన్ తో ఇబ్బందులెదుర్కొన్నతీర ప్రాంత గ్రామమైన బురదగాలి కొత్తపాలెం బాధితులకు తమ వంతుగా సామాజిక సేవా



కార్యక్రమాలలో భాగంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజనల్ మేనేజర్ బి జి శేషాద్రి, మేనేజర్ కైలాసం,సిబ్బంది మహేష్, కార్తీక్,సతీష్ లు పాల్గొన్నారు.

## పిన్ కేర్ బ్యాంకు సిబ్బంది దాతృత్వం. తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ.

చిట్టమూరు మేజర్ న్యూస్ ఫిన్ కేర్ బ్యాంకు నాయుడుపేట శాఖ సిబ్బంది దాతృత్వం చాటుకున్నారు. శనివారం చిట్టమూరు మండలం బురదగాలి కొత్తపాలెం గ్రామంలో తుఫాను బాధితులకు నిత్యాసర సరుకులు పంపిణీ చేశారు. 500 రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను బాధితులకు పంపిణీ చేశారు. మిచాంగ్ తుఫాన్ తో ఇబ్బందులెదుర్కొన్న
తీర ప్రాంత గ్రామమైన బురదగాలి కొత్తపాలెం బాధితులకు తమ వంతుగా సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజనల్ మేనేజర్ బి జి శేషాద్రి, మేనేజర్ కైలాసం,సిబ్బంది మహేష్, కార్తీక్,సతీష్ లు పాల్గొన్నారు.





## ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.



చిట్టమూరు మేజర్ న్యూస్ గూడూరుకు చెందిన శ్రీనివాస జనరల్ ఫైనాన్స్ దౌర్జన్యం చేసి, తన మోటార్ సైకిల్ వస్తువులు మార్చేసి,మానసికంగా ఇబ్బంది పెట్టారని చిట్టమూరు మండలం ఎం జంగాలపల్లికి చెందిన చిట్టేటి సుమన్ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తాను కట్టాల్సిన బాకీ లేట్ అయినందున ఎటువంటి నోటీసు అందించకుండానే మోటార్ సైకిల్ ను తీసుకెళ్లి, ప్రైవేటు స్థలంలో ఉంచి మోటార్ సైకిల్ లోని భాగాలను మార్చేసినట్లు మేజర్ న్యూస్ కు వివరించారు. బకాయి చెల్లించినా ఫైనాన్స్ సిబ్బంది తనను దుర్భాషలాడి, నిబంధనలకు విరుద్ధంగా తన మోటార్ సైకిల్ ను అప్పజెప్పారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ పోరాటానికి సిద్ధమని తెలిపిన ఆయన న్యాయం చేయాలని పోలీసులకిచ్చిన ఫిర్యాదులో కోరామన్నారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలలో యువ నేత.



నాయుడుపేట (మేజర్ న్యూస్): తిరుపతి జిల్లా నాయుడుపేట లోని చంద్రబాబు నాయుడు కాలనీలో వెలిసిన శ్రీదేవి, భూదేవి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు, సంజీవన్న యువసేన అధ్యక్షుడు పొట్లపూడి రాజేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పొట్లపూడి రాజేష్ మాట్లాడుతూ అజ్ఞానాన్ని సంహరించి విజ్ఞానాన్ని పంచే పరమ పవిత్రమైన రోజు వైకుంఠ ఏకాదశి పర్వదినం అని పేర్కొంటూ ఈ శుభ సందర్భంగా ఆ శ్రీమన్నారాయణుని ఆశీస్సుల తో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.

## ప్రజల కోరిక మేరకు విద్యుత్ దీపాలు ఏర్పాటుచేసిన పసుపులేటి సుధాకర్.



దగదర్తి మేజర్ న్యూస్:–ధగదర్తి మండలం ఉప్పలపాడులో గ్రామ ప్రజల కోరిక మేరకు పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ తనయుడు పసుపులేటి వెంకటేశ్వర్లు లక్షన్నర వ్యయంతో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ప్రతీ గ్రామంలో వెలుగులు నింపేందుకు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా పసుపులేటి సుధాకర్ గారి సొంత నిధులతో ఉప్పలపాడు లో ఏర్పాటు చేసిన విద్యుత్ దీప స్తంభాలను పసుపులేటి సుధాకర్ సూచనలతో ఆయన సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. గ్రామస్తులు పసుపులేటి కి ధన్యవాదాలు తెలిపారు. కావలి నియోజకవర్గం అభివృద్ధి పసుపులేటి ధ్యేయమని వెంకటేశ్వర్లు అన్నారు.

## రోజూ గుప్పెడు బియ్యంతో పేదలకు సాయం. మానవత్వం,పేదల సేవే లక్ష్యంగా టిఎంఆర్ విద్యార్థుల దాతృత్వం.



చిట్టమూరు మేజర్ న్యూస్ మానవ సంబంధాలు, విలువలు,ఆత్మీయత, అనుబంధాలు, సేవాభావం విద్యార్థి దశ నుంచి అలవర్చాలన్న సస్సంకల్పంతో విద్యార్థుల ద్వారా రోజూ గుప్పెడు బియ్యం సేకరించి, అనాధలు,ఆర్తులకు అండగా నిలిచే కార్యక్రమానికి తంబిరెడ్డి మనోహర్ రెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి శ్రీకారం చుట్టారు. టిఎంఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇప్పటికే పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థుల పట్ల అమ్మతనాన్ని అంకితభావంతో నిర్వహిస్తున్న విజయలక్ష్మి విద్యార్థుల్లో సేవాభావం,మానవీయ విలువలు పెంపొందించేలా మరిన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా విద్యార్థుల ద్వారా రోజూ గుప్పెడు బియ్యం సేకరించి శనివారం నాయుడుపేటలోని వృద్ధాశ్రమం,చేయూత అనాధాశ్రమలకు అందజేశారు. సేకరించిన150 కిలోల బియ్యాన్ని అందజేసిన విజయలక్ష్మి సొంత నిధులతో నెలకు సరిపడా పప్పు,నూనె, చింతపండు,కూరగాయలు, నిత్యావసర సరుకులను కూడా పంపిణీ చేశారు. మానవీయ విలువలు,సేవా దృక్పథం విద్యార్థి దశ నుండి అలవరుచుకోవాలన్న సదుద్దేశంతో రోజూ గుప్పెడు బియ్యం విద్యార్థుల ద్వారా సేకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రహంతుల్లా,మేనేజర్ ఆశా సీనయ్య, సాఫ్ట్వేర్ ఉద్యోగి సిద్ధార్థ రెడ్డి,ముని ప్రసాదు పలువురు పాల్గొన్నారు.

# అమరావతి కిడ్స్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు....



**పొదలకూరు మేజర్ న్యూస్..**స్థానిక పట్టణంలోని అమరావతి కిడ్స్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.పాఠశాలలో క్రిస్మస్ చెట్టుని ఏర్పాటు చేసి, కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ కె.సురేష్ మాట్లాడుతూ జీసస్ క్రిస్ట్ పుట్టిన రోజును ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువమంది జరుపుకునే పండుగ అని, సమాజంలోని అసమానతలను తొలగించి , ప్రజలను చైతన్య పరుచుటకు దైవదూత గా ఈ లోకానికి ఒక గొర్రెల కాపరిగా వచ్చాడని తెలియజేశారు.
తమ పాఠశాలలో అన్నీ కులాల మతాలకతీతంగా అన్ని పండుగలను నిర్వహించి వాటి ప్రధాన్యతను వివరించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకి వివరించారు.అనంతరం విద్యార్థులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని శు భాకాంక్షలు తెలుపుకున్నారు.విద్యార్థుల క్రిస్మస్ వేషదారణలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీ పతనానికి రోజులు దగ్గరపడ్డాయ్

### దేవారెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ

### రోసనూరు, జీలపాటూరు, పెళ్లకూరు, భీమవరంలో

### కార్యక్రమం

### ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందచేసిన దేవారెడ్డి



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పతనానికి రోజులు దగ్గర పడ్డాయాని మండల ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంఛార్జ్ దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు.మండలంలోని రోసనూరు, జీలపాటూరు, పెళ్లకూరు, భీమవరం గ్రామంలో ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారంటీ అను కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కింద సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారని వారు తెలిపారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పథకాల రూపంలో డబ్బులు ఇచ్చి అధికరేట్లు పెంచి డబ్బులు వసూలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు బాగుండాలంటే రానున్న ఎన్నికల్లో బాబు ముఖ్యమంత్రి కావాలని వారు తెలిపారు.ఈ మేరకు ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి ని మన నియోజకవర్గంలో గెలుపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందచేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు తదితరులు ఉన్నారు.

# చట్టాలపై అవగాహన పెంపొందిం చుకోవాలి

**ఉదయగిరిమేజర్ న్యూస్.**విద్యార్థులు విద్యార్థి దశనుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఉదయగిరి జూనియర్ సివిల్ జడ్జీకోర్టు న్యాయమూర్తి జె.అంజయ్య పేర్కొన్నారు. ఆయన శనివారం మండలంలోని గండిపాళెం గుంటుపల్లి కొండయ్య చౌదరి, వెంకట సుబ్బమ్మ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో ఉదయగిరి న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ అవర్చుకోవా లన్నారు. బాల్యదశనుండి క్రమశిక్షణతో మెలుగుతుండాలన్నారు. తెలిసి తెలియని వయస్సులో తప్పుత్రోవ పడితే భవిష్యత్ లో ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను తోటి వారిని గౌరవించాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయిలో వుండాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జి. కల్పన , ఎస్ఐ కె. ఇంద్రసేనారెడ్డి, పాఠశాల హెచ్ఎం ఎం.వెంకటేశ్వర్లు, వీఎంసీ చైర్మన్ రియాజ్, గ్రామపెద్దలు ఏ. వెంకటసుబ్బయ్య, ఆర్. వెంకటేశ్వర్లు, ఏ.వెంకటేశ్వర్లు, న్యాయవాదులు ఎస్ రామారావు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# 26 నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

గూడూరు రూరల్ .మేజర్ న్యూస్. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలి ని ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన క్రీడకరులను కనుగొని వారిని పెద్ద వేదిక కు రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయి లో రాణించుటకు ప్రోత్సహించడం,క్రీడా నైపుణ్యాలను వెలికితీసి.ప్రధాన ఉద్దేశ్యాలు గా రాష్ట్ర ప్రభుత్వంఈ నెల 26 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రికెట్.వాలీబాల్.కబడ్డీ.ఖో ఖోబ్యాడ్మింటన్ డబుల్స్.5 క్రీడల ను నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమంలో శనివారం గూడూరు మండలం లో (మున్సిపాలిటీ పరిధి లోని 30,రూరల్ పరిధి లోని 10) మొత్తం 40 సచివాలయాల లో పై ఆటలు నిర్వహించడం జరుగుతుంది.ఈ ఆటల ని విజయవంతం చేయవలసిందిగా గూడూరు పట్టణం లోని అల్లూరు అదిశేషారెడ్డి స్టేడియం నుండి పట్టణ వీధులలో %త్మిశ్రీశ్రీఎ% నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కోవి వెంకటేశ్వర



రావు,మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు.గేమ్స్ కన్వీనర్ పీడీ శివకుమార్,మండల పరిషత్,మున్సిపల్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి కిడ్స్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు....

**పొదలకూరు మేజర్ న్యూస్..**స్థానిక పట్టణంలోని అమరావతి కిడ్స్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.పాఠశాలలో క్రిస్మస్ చెట్టుని ఏర్పాటు చేసి, కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ కె.సురేష్ మాట్లాడుతూ జీసస్ క్రిస్ట్ పుట్టిన రోజును ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువమంది జరుపుకునే పండుగ అని, సమాజంలోని అసమానతలను తొలగించి , ప్రజలను చైతన్య పరుచుటకు దైవదూత గా ఈ లోకానికి ఒక గొర్రెల కాపరిగా వచ్చాడని తెలియజేశారు.
తమ పాఠశాలలో అన్నీ కులాల మతాలకతీతంగా అన్ని పండుగలను నిర్వహించి వాటి ప్రధాన్యతను వివరించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకి వివరించారు.అనంతరం విద్యార్థులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని శు భాకాంక్షలు తెలుపుకున్నారు.విద్యార్థుల క్రిస్మస్ వేషదారణలు అందరినీ



ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కాంద్ర సతీష్ నాయుడు సౌజన్యంతో పేద గిరిజనులకు దుప్పట్లు పంపిణీ.



**బోగోలు మేజర్ న్యూస్:–**బోగోలు మండలం తాళ్లూరు గ్రామ పంచాయతీలోని గిరిజన కాలనీ కాంద్ర యువ నేస్తం వ్యవస్థాపకులు కాంద్ర సతీష్ నాయుడు సౌజన్యంతో చలిగాలులతో ఇబ్బంది పడుతున్న పేద గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో అతిథులుగా యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షుడు బాపట్ల వెంకటపతి పాల్గొని వారి చేతుల మీదుగా పేద గిరిజన కుటుంబాలకు దుప్పట్లు అందజేశారు.అనంతరం బాపట్ల వెంకటపతి మాట్లాడుతూ సమాజంలో పేద బడుగు బలహీన వర్గాలు వారికి తమ వంతు సేవలు అందించాలనే సంకల్పం అందరిలోనూ ఉండదని కొందరికే ఉంటుందని అలాంటి వారిలో బోగోలు మండలానికి చెందిన కాంద్ర సతీష్ నాయుడు గారు ఒకరన్నారు.
సతీష్ నాయుడు గారు ఉన్నతచదువులు చదివి ఉద్యోగరీత్య హైదరాబాదులో సీనియర్ సివిల్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తూ అతనికి వచ్చే కొంత జీతంలో పేద ప్రజలకు ఏదో ఒక విధంగా సహాయం చేయాలనే సంకల్పంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడంలో ఉన్న ఆనందం మరొకటి లేదన్నారు. మన దేశానికి
స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలలోని అడుగుడిన నేటికీ గిరిజనుల జీవనసర లిల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగకపోవడం విచారకరమన్నారు.
కంప్యూటర్ టెక్నాలజీ యుగం వచ్చిందని అనేకమంది చెబుతున్నప్పటికీ నేటికీ పేద గిరిజనలు యానాదులు నివసిస్తున్న ప్రాంతాల్లో కనీస వసతులు నివేశ స్థలాలు లేక పక్కా ఇల్లు మంజూరు కానందున పూరి గుడిసెల్లో రెండు మూడు కాపురాలు ఉంటూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.
ప్రభుత్వాలు అధికారులు గిరిజనులకు అభివృద్ధి సంక్షేమం ఫలాలు అందే విధంగా చో %శ్రీ%రవచూపాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఉన్నతాధికారులు చైతన్య కార్యక్రమాలు నిర్వహించి పథకాలపై అవగాహన పెంపొందించి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు .
ఈ కార్యక్రమంలో కాంద్ర యువ నేస్తం సభ్యులు పీట్ల సతీష్ కుమార్ స్థానిక గిరిజనలు తదితరులు పాల్గొన్నారు .

### అదాని వరల్డ్ స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**ముత్తుకూరు డిసెంబర్ 23 (మేజర్ న్యూస్)** కృష్ణపట్నం అదాని వరల్డ్ స్కూల్లో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం స్కూల్ ఆవరణంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా యేసు ప్రభువు యొక్క జననం గురించి విద్యార్థిని విద్యార్థులు వారి వారి నటన ప్రదర్శనలు ఎంతగానో అలరించారు అని ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల తెలిపారు. విద్యార్థులు ఎరుపు మరియు తెలుపు రంగు దుస్తులను ధరించి శాంతా క్లాస్ దేవతల వేషధారణలో అందంగా డాన్సులు చేశారు. ఏసుక్రీస్తు గేయాలను చక్కగా ఆలపించి క్రీస్తు జననం గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ క్రీస్తు జననం సత్యాన్వేషణ మార్గానికి ఆదర్శంగా ఉంటుందని ఆయన బోదనలు నిజమైన సత్య అన్వేషణ మార్గానికి మంచి మార్గం చూపే విధంగా ఉంటాయని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు జన్మ దిన ఉద్దేశం అందరూ శాంతి సామరస్యంతో నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అవకాశం ఇస్తే పోటీ చేస్తా

## - ఉదయగిరి రేసులో "డాక్టర్ పిట్టి"

## - బీసీల జాబితాలో మల్లికార్జున యాదవ్



**నెల్లూరు, మేజర్ న్యూస్** జిల్లాలోని ఉదయగిరి నియోజకవర్గం లో టిడిపి నుండి పోటీ చేసేందుకు బీసీ నేతలు క్యూ కడుతున్నారు. ఇప్పటికే అక్కడనుండి అవకాశం కల్పించాలని జడ్పీ మాజీ చైర్మన్ చంచల్ బాబు యాదవ్ రేసులో ఉండగా, మరో బీసీ నేత డాక్టర్ పిట్టి మల్లికార్జున రావు యాదవ్ పావులు కదుపుతున్నట్లు సమాచారం. అయితే మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు మాత్రం ఉదయగిరి టికెట్టు నాదేనని పేర్కొంటున్నారు. ఇప్పటికే ఆయన తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఉదయగిరి టికెట్టు పై ఉత్కంఠత నెలకొంది. ఇదిలా ఉంటే ప్రస్తుత ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కూడా తనదైన శైలిలో ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఉదయగిరి టిడిపిలో గందరగోళం నెలకొంది.

**- టిడిపి అవకాశం ఇస్తే పోటీ చేస్తా... డాక్టర్ పిట్టి**

తెలుగుదేశం పార్టీ తనకు అవకాశం ఇస్తే ఉదయగిరి నియోజకవర్గ నుండి పోటీ చేస్తానని ప్రముఖ వైద్యులు పిట్టి మల్లికార్జున రావు యాదవ్ అంటున్నారు. గెలిచే అవకాశాలు కూడా తనకే ఉన్నాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీసీ కోటాలో తనకు టికెట్ వస్తుందని భావిస్తున్న ఆయన ఇప్పటికే పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆయన పేరును కూడా పార్టీ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు సమాచారం. కాగా గతంలో ఎన్నడు లేని విధంగా ఉదయగిరి టికెట్టును పెద్ద సంఖ్యలో నాయకులు ఆశించడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. మరి గిరిలో బరిలో దిగేది ఎవరో.. అన్న ఆసక్తి మెట్ట ప్రాంత నేతల్లో నెలకొంది.

# ఇంటి వద్దకే పింఛన్, రేషన్ - ఎంపీ ఆదాల

**గొడవలు, వివాదాలు లేని సుపరిపాలనే లక్ష్యం**

**ములుముడి అభివృద్ధికి రూ.30లక్షలు జడ్పీ నిధులు**

**మంజూరు - ఆనం**

**ములుముడిలో జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి కోసం**

**రూ.36 లక్షలు మంజూరు**

**ములుముడి గ్రామంలో అభివృద్ధి నిర్మాణం పనులకు**

**శంకుస్థాపన చేసిన ఎంపీ ఆదాల, ఆనం**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని రూరల్ మండలంలోని ములుముడి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ములుముడి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. రూ. 36 లక్షల రూపాయల నిధులతో ములుముడి గ్రామానికి జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని త్వరలోనే ఆ పనులు మొదలవుతాయని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రజల ఇంటి వద్దకే ఫించన్, రేషన్ అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, గతంలో ఇటువంటి కార్యక్రమాన్ని ఏ ప్రభుత్వం కూడా చేయలేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా గడపవద్దకే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. సంక్షేమం అభివృద్ధి రెండు కూడా సమానంగా జరుగుతున్నాయని ఎంపీ ఆదాల తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించిన నిధులు నేరుగా మహిళల ఖాతాల్లోకి చేరుతున్నాయని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు ములుముడి గ్రామంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, రూరల్ జెసిఎస్ కన్వీనర్ చేరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గ్రామ



ముఖ్య నాయకులు దొడ్ల మస్తానయ్య యాదవ్ , ఎంపిటిసి సభ్యులు ఝాన్సీ, ఏఎంసి చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, రాష్ట్ర వైకాపా బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాంగోపాల్ తదితరులతో కలసి సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ములుముడి గ్రామంలో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపనకు విచ్చేసిన ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి, మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డిలకు స్థానిక గ్రామ ప్రజలు అపూర్వ ఘన స్వాగతం పలికారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో గొడవలు, వివాదాలు లేకపోతేనే గ్రామ అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. గతంలో ములుముడి గ్రామంలో గొడవలు, వివాదాలు అధికంగా ఉన్నందువల్ల చాలావరకు నష్టపోయారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానికులకు గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రశాంతత వాతావరణంలో ప్రజలు సుఖశాంతులతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిషత్ నుంచి రూ. 30 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరుగుతుందని మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుముడి గ్రామ నాయకులు దండి మురళి, బాలు పెంచలయ్య, రామచంద్రయ్య, రామకృష్ణయ్య, గోపి, లక్ష్మీ నరసయ్య, చెంచయ్య, అజీజ్, గ్రామ వైఎస్ ఎస్సీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

### కత్తి దాడిలో గాయపడిన బాధితులను పరామర్శిస్తున్న పసుపులేటి టీం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి ముసునూరు గ్రామంలో శుక్రవారం జరిగిన కత్తి దాడిలో తీవ్ర గాయాలతో కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను పసుపులేటి టీం సభ్యులు పరామర్శించారు. పి ఎస్ ఆర్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ ఆదేశాల మేరకు ఆయన సోదరులు పసుపులేటి వెంకటేశ్వర్లు కావలి ఏరియా వైద్యశాలకు చేరుకొని బాధితులతో మాట్లాడారు అనంతరం దాడికి జరిగిన కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా మేము అండగా ఉంటామని బాధితులకు తెలిపారు.

### టిడిపి కార్యకర్త సురేష్ నివాళులర్పించిన కావ్య కృష్ణారెడ్డి





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణము ముసునూరు గ్రామంలో శుక్రవారం జరిగిన కత్తి దాడి సంఘటనలో ఒకరి చనిపోగా నలుగురికి తీవ్ర గాయాలయని అందరికీ తెలిసిన విషయమే కత్తి దాడిలో మృతి చెందిన సురేష్ భౌతిక్యానికి కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి శనివారం వారి గృహానికి వెళ్లి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు కుటుంబానికి అండగా ఉంటామని తెలిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో మలిశెట్టి వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు.

### నలంద కాన్సెప్ట్ స్కూల్లో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు.




**కావలి మేజర్ న్యూస్ :**కావలి పట్టణంలో కోపరేటివ్ కాలనీలో ఉన్న నలంద కాన్సెప్ట్ స్కూల్లో శనివారం క్రిస్మస్ శ్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ముఖ్యఅతిథిగా నలంద వ్యవస్థాపకులు ఎండి మహోజర్ డైరెక్టర్ వాసిం ప్రిన్సిపాల్ షఫీ రెవరెండ్ జైపాల్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ప్రియ క్రిస్మస్ సందర్భంగా రెవరెండ్. జైపాల్ క్రిస్మస్ యొక్క ప్రత్యేకతను పిల్లలకు వివరించారు. క్రీస్తు పుట్టుక ఎలా జరిగింది. క్రీస్తు లోకానికి వచ్చి ఏ విధంగా ప్రజల చేసిన పాపముల నిమిత్తం చనిపోయి తిరిగి మరలా ఏ విధంగా లేచాడు క్లుప్తంగా పిల్లలకు వివరించడం జరిగింది.